


పిల్లల రిపోర్ట్ కార్డ్ విజిటింగ్ కార్డ్ కాదు

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




ఇదేనా ప్రజాపాలన?:హరీశ్ రావు

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 30 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- మంగళవారం 30 జనవరి 2024







# అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

- ఆరోగ్య శ్రీ బిల్లుల చెల్లింపులు వేగవంతం
- బీబీ నగర్ ఎయిమ్స్ పూర్తి సేవలందించేలా దృష్టి
- వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్ తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించే వీలుంటుందని అన్నారు. ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీ ని అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులతో చర్చించారు. ఈ నిబంధన కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోందని అన్నారు. మెడికల్ కాలేజీ ఉన్న ప్రతీ చోట నర్సింగ్, ఫిజియోథెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కామన్ పాలసీని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తు , కమీషనర్ కర్ణన్, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి, సీఈఓ ఆరోగ్యశ్రీ విచలక్షి, తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్, ఎల్బీ నగర్, సనత్ నగర్, అల్వాల్ లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆసుపత్రులకు అనుసంధానంగా ఉండేలా వివరాలు 2లో

## వచ్చే నెల 27న రాజ్యసభ ఎన్నికలు




**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూ ల్ విడుదలైంది. 15 రాష్ట్రాలలో 56 స్థానాలకు ఎన్నికలు జరగ నున్నాయి. వీటిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చెరో మూడు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఫిబ్రవరి 8న ఎన్నికల నోటి ఫికేషన్ విడుదల వుతుంది. 27న పోలింగ్ జరుగుతుంది. తెలంగాణ నుంచి సంతోష్, లింగయ్య యాదవ్, వద్దిరాజు రవి చంద్రల పదవీకాలం ఏప్రిల్ 4న పూర్తవుతుంది. ఆంధ్ర ప్రదేశ్ లో సిఎం రమేశ్, కనకమేడల రవీంద్ర కుమార్, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిల పదవీకాలం కూడా అదే రోజున ముగుస్తుంది.

## టిఎస్ ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్ల నియామకాలు: ఎండి సజ్జనార్



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** తెలంగాణలో త్వరలోనే డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్మెంట్ ఉంటుంది అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీపై ఇటీవల సంస్థ ఎండి సజ్జనార్ కూడా ప్రకటన చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీలో రద్దీ బాగా పెరిగిందన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సమకూర్చు కోవాలని టిఎస్ ఆర్టిసి యాజమాన్యం నిర్ణయిం చిందని చెప్పారు. ఇప్పటికే 1325 డీజిల్, మరో 1050 ఎలక్ట్రిక్ బస్సులు వాడకంలోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఈ 2,375 బస్సులు విడతల వారీగా అందుబాటులోకి వస్తాయన్నారు. వాటికి తోడు మరిన్ని కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ ప్లాన్ చేస్తోం దన్నారు. కొత్త బస్సుల్లో విధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్మెంట్ ను చేపట్టను న్నట్లు చెప్పారు. 80 మంది ఆర్టీసీ కానిస్టేబుళ్ల ట్రైని ంగ్ ప్రస్తుతం కొనసాగుతోందని ఫిబ్రవరి మొదటి వారంలో వారంతా విధుల్లో చేరుతారని సజ్జనార్ స్పష్టం చేశారు.

## నాలుగు నెలలైనా స్ట్రీట్ లైట్స్ వేయరా..?

- జీహెచ్ఎంసీ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్
- నాంపల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఎంపీ
- రూ.2 కోట్లకు పైగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.. మరికొన్ని పనులకు శంకుస్థాపన



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** బస్తీవాసులు ఫిర్యాదు చేసిన నాలుగు నెలలైనా కనీసం స్ట్రీట్ లైట్స్ వేయకపోతే ఎలా అని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి జీహెచ్?ఎంసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉదయం తన సికింద్రాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నాంపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. మల్లెపల్లి డివిజన్ ఆఘాపురా బస్తీలో పవర్ బోర్ ప్రారంభించారు. గడగడపకు వెళుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ పర్యటనలో భాగంగా.. నాంపల్లి వద్ద పర్యటించిన కిషన్ రెడ్డికి స్థానికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపారు. స్ట్రీట్ లైట్లు లేవని, అర్ధరాత్రి బస్తిలో బయటకు రావాలంటే భయంగా ఉందని వాపోయారు. నవంబర్ లో ఫిర్యాదు చేసినా, అధికారులు పట్టించుకోలేదని.. నాలుగు నెలలుగా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిపారు. బస్తిలో అర్ధరాత్రి నడవాలంటే భయం భయంతో ఇళ్లకు చేరుకోవాల్సి వస్తుందని తెలిపారు. అధికారులకు చెప్పి బస్తిలో స్ట్రీట్ లైట్లు వేయించాలని తెలిపారు.

### అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి..

స్థానికుల సమస్యలను విన్న కేంద్ర మంత్రి వెంటనే అధికారులను అక్కడికి పిలిపించారు. ఎందుకు స్ట్రీట్ లైట్స్ వేయలేదని ప్రశ్నించారు. ఒకటి కాదు రెండు రోజులు కాదు నాలుగు నెలలుగా సమస్య చెబుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ సీరియస్ అయ్యారు. అయితే అధికారులు స్ట్రీట్‌లైట్ల రిపేర్ల మెటీరియల్‌కు నిధులు లేవని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫోన్ కలిపారు. స్ట్రీట్ లైట్స్ కోసం అధికారులను అడిగితే నిధులు లేవని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే నాలుగు నెలలుగా కంప్లైంట్ ఇచ్చినా ఎందుకు స్పందించడం లేదంటూ ప్రశ్నించారు. నిధులు లేవని ప్రజలను అంధకారంలో ఉండమంటారా అని నిలదీశారు. ప్పటికైనా స్పందించింది మల్లేపల్లి డివిజన్ ఆఘాపురాలో వెంటనే స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రమంత్రి ఆదేశాలకు కమిషనర్ స్పందించినట్లు తెలుస్తున్నది.

### అభివృద్ధి పనులు ప్రారంభం..

నాంపల్లి నియోజకవర్గంలోని బస్తీ పర్యటనల్లో భాగంగా కేంద్ర మంత్రి వివరాలు 2లో



## కోమటిరెడ్డిది అహంకారం:కెటిఆర్

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి సోమవారం జరిగిన సమావేశంలో దుర్మార్గంగా వ్యవహరించిన తీరు పైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జడ్పీ చైర్మన్ అయిన సందీప్‌రెడ్డిపై అధికారం, అహంకారంతో కోమటిరెడ్డి వ్యవహరించిన తీరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. అహంకారంతో అడ్డగోలుగా జడ్పీ చైర్మన్‌పై దుర్భాషలాడిన మంత్రి కోమటిరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కోమటిరెడ్డి ప్రజలు, ప్రజా ప్రతినిధులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి పైన నోరు పారేసుకుంటున్నారన్నారు. మొన్నటికి మొన్న రైతుబంధు అడిగితే రైతులను చెప్పుతో కొట్టామని తన అహంకా రాన్ని బయట పెట్టుకున్న మంత్రి కోమటిరెడ్డి, సోమవారం జిల్లా జడ్పీ చైర్మన్‌పై అదే నోటి దురుసు చూపించారన్నారు. ప్రజా పాలన అని ప్రచా రం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాప్రతినిధులకు కూడా గౌరవం లేకుండా నియంతృత్వ ధోరణిలో పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులపైన కాంగ్రెస్ పార్టీ అరాచకాలను అడ్డుకొని తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ దురహంకారంతో వ్యవహరిస్తే ఊరుకునేది లేదని, బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకునికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డితో కెటిఆర్ ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ అంతా సందీప్ రెడ్డికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీలో ఉన్న కింది స్థాయి కార్యకర్త నుంచి ఎంఎల్ఎ, ఎంపి వరకి ఎవరికి ఇబ్బంది ఎదురైనా 60 లక్షల మంది కార్యకర్తల బలగం ఉన్న బిఆర్ఎస్ పార్టీ కుటుంబం భరోసాగా నిలబడుతుందని తెలిపారు. కోమటిరెడ్డి అరాచకపు వ్యవహారంలో గట్టిగా నిలబడి, నిలదీసిన సందీప్‌రెడ్డిని కెటిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎంత దుర్మార్గ పూరిత వ్యవహారాలకు దిగినా, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు అయ్యేదాకా ఇలాగే కొట్లాడుదామని సందీప్‌రెడ్డితో కెటిఆర్ అన్నారు.

## నాలుగు నెలలైనా స్ట్రీట్ లైట్స్ వేయరా..?

(మొదటి పేజీ తరువాయి)

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన వాటి ప్రారంభోత్సవాలు చేశారు. ఆసిఫ్ నగర్ డివిజన్ హుడా కాలనీ సూరజ్ గార్డెన్‌లో కిషన్ రెడ్డి పవర్ బోర్‌ను ప్రారంభించారు. గుడిమల్కాపూర్ ఉషోదయ కాలనీలో ఫుట్ పాత్ డెవలప్?మెంట్ పనులు, వీడీసీసీ రోడ్‌ను ప్రారంభించారు. గుడిమల్కాపూర్ సివరేజ్ లైన్‌ను ప్రారంభించారు ఎస్బీఐ కాలనీలో వీడీసీసీ రోడ్, ఫుట్ పాత్ ప్రారంభించి వాటర్ లైన్ డెవలప్?మెంట్ పనులకు శంకుస్థాపన చేశారు. అహ్మద్ నగర్ డివిజన్ నెహ్రూ నగర్ అంబేద్కర్ కాలనీ కమ్యూనిటీ హాల్ పవర్ బోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పర్యటనలో ఆయా విభాగాల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

## ఇదేనా ప్రజాపాలన?:హరీశ్ రావు



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** కాంగ్రెస్ 'ప్రజాపాలన'లో సాటి ప్రజా ప్రతినిధులను మంత్రులు అవమానపరుస్తున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మొన్న రైతుబంధు రాదన్న వారిని చెప్పుతో కొట్టండని పిలుపు నిచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సోమవారం యాదాద్రి భువనగిరి జెడ్పి చైర్మన్ సందీప్‌రెడ్డిపై అధికారిక కార్యక్రమంలో అకారణంగా దుర్భాషలాడి కాంగ్రెస్ నియంతృత్వ పోకడలకు నిదర్శనంగా నిలిచారని పేర్కొన్నారు. కోమటిరెడ్డి తాను మాట్లాడింది చాలదన్న ట్లుగా పోలీసులకు హుకుం జారీ చేసి సందీప్‌రెడ్డిని బలవంతంగా బయటకు పంపించారని ఆరోపించారు. కోమటిరెడ్డి తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా కోమటిరెడ్డి పోకడలను తీవ్రంగా ప్రతిఘటించాలని పిలుపు నిచ్చారు. కోమటిరెడ్డికి ప్రజా స్వామ్యం మీద ఏ మాత్రం నమ్మకమున్నా జిల్లా పరిషత్ ఛైర్మన్ సందీప్ రెడ్డికి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని గూడూరు గ్రామంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఇదే సభలో జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. సందీప్ రెడ్డి మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిర్మించిన భవనాలను ప్రారంభించడమే కాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం పై బుర ద జల్లడం సరికాదన్నారు. రైతుబంధు అడిగినోళ్లను చెప్పుతో కొట్టాలనడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమయంలో మం త్రి కోమటిరెడ్డి జోక్యం చేసుకొని మహానాయకుడు మాధవరెడ్డి కడుపులో పుట్టిన సందీప్‌రెడ్డి ఓ బచ్చా కనీసం వార్డు మెంబర్ గా గెలవలేని వ్యక్తి అంటూ విమర్శలు చేశారని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాంగ్రెస్ శ్రేణులు స్టేజ్ పైకి వచ్చారు. సందీప్ రెడ్డిని తోసివేసే ప్రయత్నం చేయగా బిఆర్ఎస్ శ్రేణులు ఆయనను పక్కకు తీసుకువెళ్లినట్లుగా చెబుతున్నారు. దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేసిన హరీశ్ రావు ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇండియా కూటమిపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :**ప్రతిపక్షాల ఇండియా కూటమిపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.కూటమి పరిస్థితి కుక్కలు చింపిన విస్తరైపోయిందని విమర్శించారు.బిహార్ రాజకీయాలే ఇందుకు నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి తిరుగే లేదని, 350కి పైగా స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు.తెలంగాణలో 10 ఎంపీ స్థానాలు గెలుస్తామన్నారు.

# అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని అన్నారు. రాష్ట్రంలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల్లో ఇంకా ప్రారంభం కాని వాటి వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరపాలని అధికారులకు సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్ లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని సీఎం అన్నారు. ఎయిమ్స్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీంతో ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందన్నారు. ఎయిమ్స్ ను సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరిస్తానని సీఎం అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం కేవలం హైదరాబాద్ పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఏరియాల వారీగా ఎక్కడికక్కడ వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలన్నారు. సంబంధిత మెడికల్ కాలేజీల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి విస్తరణలో సమస్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఉస్మానియా హెరిటేజ్ భవనానికి సంబంధించి కోర్టులో ఉన్నందున, కోర్టు సూచనల ప్రకారం ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుందామని సీఎం అన్నారు.మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ నిర్వహణ బాధ్యతను పెద్ద ఫార్మా కంపెనీలు తమ సి ఎస్ ఆర్ నిధులను ఉపయోగించి హౌస్ కీపింగ్ సేవలను మెరుగుపరచాలని అన్నారు. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో ఏదో ఒక ఆసుపత్రిలో దీనిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరు, నిధులకు సంబంధించి సీఎం అధికారులతో చర్చించారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు విధిగా విడుదల చేయాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులను ప్రతీ మూడు నెలలకోసారి విడుదల చేసేలా ఒప్పందం కుదుర్చుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా వున్న టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్పిటల్స్ కు పెండింగ్ లో ఉన్న రూ.270 కోట్ల ఆరోగ్య శ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని చెప్పారు. అలాగే జూనియర్ డాక్టర్స్ , ఆశ వర్కర్స్, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెల క్రమం తప్పకుండ అందించేలా చూడాలన్నారు. 108,102 సేవల పనితీరును ముఖ్యమంత్రి అరా తీశారు, మెరుగైన సేవలు అందించేలా చూడాలని సీఎం ఆదేశించారు.

# మేడారం జాతర పనుల్లో అధికారులను పరుగులు పెట్టిస్తున్న మంత్రి సీతక్క!

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** వరుస సెలవులు కావడంతో తెలంగాణ నుంచే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాలనుంచి కూడా భక్తులు మేడారం సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. శుక్రవారం రోజు ఏకంగా 70 వేలమందికి పైగా మేడారానికి భక్తులు తరలి వచ్చి అమ్మవార్లకు తమ మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు జాతరకు సమయం దగ్గర పడుతుండటంతో మేడారంలో అభివృద్ధిపనులకు డెడ్‌లైను విధించింది ప్రభుత్వం. ఈ క్రమంలో మంత్రి సీతక్క దగ్గరుండి స్వయంగా అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నారు. మేడారం మహాజాతరకు కేవలం 25 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది.. జాతరకు నెల రోజుల ముందునుండే భక్తులు తరలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జాతర ఏర్పాట్లలో



మరింత స్పీడు పెంచింది.. ఈ నెల 31వ తేదీ లోపు అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు డెడ్ లైన్ విధించారు. ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీవరకు మేడారం మహాజాతర నిర్వహిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న ఈ జాతరను రాష్ట్ర ప్రభుత్వం కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఏర్పాట్లు చేస్తోంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌర్యాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శబరిష్ తో కలిసి జాతర పనులను పరిశీలించారు. పోలిస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి సీసీ కెమెరాల నిఘాను పరిశీలించారు. దొంగతానాల నివారణ, తప్పిపోయిన వారిని ట్రాక్ చేయడం, క్యూ లైన్లలో తొక్కిసలాట జరుగకుండా చేపట్టాల్సిన చర్యలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. అలాగే భక్తులు జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసేందుకు ట్యాపులు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ విద్యుత్ సంస్థలో ప్రక్షాళన షురూ..

## 11 మంది డైరెక్టర్లు తొలగింపు

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం**

**- తెలంగాణలో విద్యుత్ సంస్థల డైరెక్టర్ల తొలగిస్తూ ఉత్తర్వుల జారీ**

**పిసిడబ్ల్యూ న్యూస్/**హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో విద్యుత్ సంస్థల డైరెక్టర్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అక్రమంగా నియామకం పొందిన మొత్తం 11 మందిపై వేటు వేశారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లను తొలగిస్తూ సోమవారం సీఎస్ శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు.. వెంటనే కొత్త డైరెక్టర్ల నియామకాలకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత శాఖను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిరాగానే ముందుగా విద్యుత్ సంస్థపైనే దృష్టి పెట్టిన విషయం తెలిసిందే. అసెంబ్లీ వేదికగా విద్యుత్ శాఖలో జరిగిన అక్రమాలపై 30 పేజీలతో శ్వేతపత్రం సైతం విడుదల చేశారు. దీనిపై రెండ్రోజులు అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వాడీవేడి చర్చలు జరిగాయి. తాజాగా.. సంస్థలో ప్రక్షాళన ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే విద్యుత్ డిపార్ట్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిస్తున్న డైరెక్టర్లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కాలిగోటికి సరిపోని వాడే మిమ్మల్ని ఫామ్ హౌజ్‌లో పండబెట్టాడు

**- కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి ఝలక్**



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** యాదాద్రి – కాలిగోటికి సరిపోని వాడే మిమ్మల్ని ఫామ్ హౌస్ లో పండబెట్టాడని ఎమ్మెల్యే కేటీఆర్ కు రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సెటైర్ వేశారు. యాదాద్రి జిల్లా పర్యటించిన ఆయన కేటీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యాలకు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కాలు గోటికి రేవంత్ రెడ్డి సరిపోడని అంటావా? అంటూ మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలంలోని మహాదేవపూర్ లో వేణుగోపాలస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన కాలిగోటికి సరిపోని రేవంత్ రెడ్డే, మిమ్మల్ని తొక్కితే 50 వేల ఓట్లతో ఒక్కొక్కరు ఓడిపోయారు అది గుర్తు పెట్టుకో అంటూ మండిపడ్డారు.జెడ్పీటీసీ నుంచి ఇండిపెండెంట్ ఎమ్మెల్సీగా గెలిచి అంచలంచలుగా ఎదిగిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని అన్నారు. నువ్వు కేసీఆర్ పేరుతో దొంగ మాటలు చెప్పి ఎమ్మెల్యే అయ్యావని విమర్శించారు. రేవంత్ రెడ్డి చిటికెనా వేలుకు కూడా సరిపోవంటూ కేటీఆర్ పై ధ్వజమెత్తారు. కేటీఆర్ బాషా మార్చుకోవాలని, ముఖ్యమంత్రిని గౌరవించడం నేర్చుకోవాలని మంత్రి హితవు పలికారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మూడవరోజే మూసీ ప్రక్షాళన గురించి మాట్లాడారు.. మీరెప్పుడైనా మాట్లాడారా? ప్రశ్నించారు. కొండమాడుగు లో కాలుష్య పరిశ్రమలు తీసివేసి రెసిడెన్షియల్ జోన్ గా మారుస్తామని హామీ ఇచ్చారు.

## పిల్లల రిపోర్ట్ కార్డ్ విజిటింగ్ కార్డ్ కాదు

**- తల్లిదండ్రులకు ప్రధాని మోడీ హితవు**

**- విద్యార్థులు తమతోనే పోటీ పడాలి, ఇతరులపై కాదు**

**- పిల్లలు ఒత్తిడిని అధిగమించడం కీలకం**

**- వారి సవాళ్లను తల్లిదండ్రులు, టీచర్లు ఉమ్మడిగా తేల్చాలి**

**- నేను అర నిమిషంలో నిద్రిస్తాను**



**పిసిడబ్ల్యూ న్యూస్/న్యూఢిల్లీ :** ఒత్తిడిని అధిగమించేలా పిల్లల్లో దృఢవిశ్వాసాన్ని పాదుకొల్పడం కీలకం అని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉద్ఘాటించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారానికి తల్లిడండ్రులు, టీచర్లు ఉమ్మడిగా మార్గాలు అన్వేషించాలని ప్రధాని హితవు చెప్పారు. తన వార్షిక పరీక్ష పే చర్చ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో ప్రధాని మోడీ ముఖాముఖి సాగిస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లల రిపోర్ట్ కార్డ్‌ను సొంత విజిటింగ్ కార్డ్‌గా పరిగణించరాదని సలహా ఇచ్చారు. విద్యార్థులు తమతోనే పోటీ పడాలి తప్ప ఇతరులతో కాదని మోడీ సూచించారు. 'ఒత్తిడిని అధిగమించడంలో మన పిల్లల్లో దృఢవిశ్వాసం పాదుకొల్పడం కీలకం.మనం స్విచాఫ్ చేయరాదు. ఒత్తిడి అంతం కావాలి. ఎటువంటి ఒత్తిడినైనా తట్టుకొనే సత్తా వారిలో ఉండాలి. ఒత్తిడి పెరుగుతూనే ఉంటుందని, దానిని ఎదుర్కొనేందుకు సంసిద్ధం కాగలమనే నమ్మకం వారిలో ఉండాలి' అని మోడీ అన్నారు. విద్యార్థులు 'తమ కన్నా మరింత తెలివైనవారితో ఎల్లప్పుడూ స్నేహం చేయాలి' అని కూడా ప్రధాని సూచించారు. 'అటువంటి మిత్రుల వల్ల మీరు స్ఫూర్తి పొందాలి. చదువులు, పరీక్షల ఒత్తిడి మిమ్మల్ని దెబ్బ తీయరాదు' అని ఆయన అన్నారు. పోటీ, సవాళ్లు ప్రేరణలుగా ఉంటున్నా పోటీ తప్పనిసరిగా ఆరోగ్యదాయకంగా ఉండాలి అని మోడీ అన్నారు.'ఇతర పిల్లల గురించిన ఉదాహరణలను తల్లిదండ్రులు ఎంతో మండి తమ పిల్లలకు ఇస్తుంటారు. తల్లిదండ్రులు అటువంటి పనులకు స్వస్తి పలకాలి' అని ప్రధాని అన్నారు. 'తమ జీవితాలలో అంతగా విజయవంతం కాని తల్లిదండ్రులకు చెప్పేందుకు ఏమీ ఉండకపోవడం లేదా తమ విజయాల గురించి ప్రపంచానికి చెప్పాలనుకుంటుండడం, తమ పిల్లల రిపోర్ట్ కార్డ్‌ను వారి విజిటింగట కార్డ్‌గా పరిగణిస్తుండడం కూడా మనం గమసించాం. వారు ఎవరినైనా కలుసుకున్నప్పుడు తమ పిల్లల గురించి వారిక చెపుతుంటారు' అని ప్రధాని పేర్కొన్నారు. 'పిల్లలను ఇతరులతో పోల్చి చూడకూడదు. అది వారి భవిష్యత్తుకు నష్టదాయకం అవుతుంది. కొందరు తల్లిదండ్రులె తమ పిల్లల రిపోర్ట్ కార్డ్‌ను వారి విజిటింగ్ కార్డ్‌గా పరిగణిస్తుంటారు.

# ఇదాో... బిల్లల జూదం ఆట!

**-మూడు బిల్లలతో జేబులు గుల్ల!**

**-వేలాది రూపాయలు నష్టబోతున్నారు**



**పిసిడబ్ల్యూ న్యూస్/ప్రత్యేక ప్రతినిధి(జనవరి 29):** పరకాల చెందిన నలుగురు సభ్యులతో కూడిన మూడు బిల్లలతో జూదం ఆట కొనసాగిస్తుంది. ఈ ఆట ప్రారంభంలో ఆ బృందంలోని సభ్యులు కాయ్.. రాజా కాయ్.. అన్న తరహాలో మూడు బిల్లలపై డబ్బులు విసురుతారు. వారికి అందులో విజయం లభిస్తుంది. డబ్బులు రెండింతలు అందిస్తారు. ఆ మూడు బిల్ల లలో రెండు నల్లవి కాగా ఒకటి ఎరుపు రంగు. ఎరుపు రంగు బిల్ల పై డబ్బులు విసిరిన వారు విజేతలుగా నిలుస్తారు. అంతకుముందు ఆ జూదంలో గెలిచినవారు జనం కూడా గానే తిరిగి అందులో చేరిపోతారు. అంతకు వారు విజేతలుగా నిలిచారని భావించిన ఇతరులు వారు ఏ బిల్లా మీద డబ్బు వేశారు దానిపైనే వేస్తుంటారు. అది ఎరుపు బిళ్ళ కాకపోవడంతో డబ్బులు పోగొట్టుకుంటారు. ఇలా పశువుల సంతల కాడా మూడు బిల్లలాట కొనసాగిస్తుంటారు. గొర్రెలు, పశువులు, అమ్మడానికి, కొనడానికి వచ్చిన వారు ఈ జూదంలో డబ్బులు పోగొట్టుకొని విషాద వదనాలతో వెళ్లడం గమనార్హం. అలాగే కొత్త సినిమా వచ్చిన రోజున రద్దిని చూసి మూడు నాలుగు రోజులు అక్కడే మూడు బిల్లల జూదం కొనసాగిస్తుంటారు.

**ప్రధాన జాతరలు కూడా అడ్డాలే!**

ఈ ప్రాంతంలో జరిగే ప్రధాన జాతరలో వీరు బిల్లాలాట కొనసాగిస్తూ వేలాది రూపాయలు గడిస్తుంటారు. అందులో సంబంధిత అధికారులకు సైతం ఒప్పందం ప్రకారం మాముళ్ళు ముట్టు చెబుతుంటారు. లేకుంటే నిషేధం ఉన్న ఆ జూదం ఆటను బహిరంగంగా ఎలా నిర్వహిస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకసారి మూడు బిల్లలాట నిర్వాహకుడు ఒప్పందం ప్రకారం ఇవ్వకపోతే అతడికి తమదైన రీతిలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు ఉన్నాయి. ప్రస్తుతం పరకాలలో మూడు బిల్లల జూదం ఆట నిరాటంకంగా కొనసాగుతుండడం పట్ల పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారనేది ఇక్కడ చర్చ జరుగుతుంది.

# ప్రజలకు వైద్య సేవలు అందించడానికే.. పల్లె దవఖానలు

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే పల్లె దవాఖానాలు ప్రారంభించినట్లు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో నూతనంగా రూ. 20లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానాను మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.పల్లె దవాఖానా లో వైద్యులు, ల్యాబ్, ఫార్మసీ, ఓపి గదులను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసారు. అనంతరం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముల్కనూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ముల్కనూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయాలని, అప్ గ్రేడ్ చేసే విషయమై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ దామోదర



రాజనరసింహలతో మాట్లాడతానని అన్నారు. రాబోయే ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో రూ.170 లక్షలతో గట్ల నర్సింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, స్థానిక తహశీల్దార్ ప్రవీణ్, ఎంపిడివో భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్వో లు డాక్టర్ యాకుబ్ పాషా, డాక్టర్ ఉమాశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, ముల్కనూర్ సర్పంచ్ మాడ్గుల కొమురయ్య, ఎంపిపి అనిత, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల దళం, బలం, గళం ఎప్పటికీ బిఆర్ఎస్సే: ఆరూరి రమేష్

**-సిఎస్ఆర్ గార్డెన్‌లో బిఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం**



**పిసిడబ్ల్యూ న్యూస్/హన్మకొండ జిల్లా స్టాపర్:**అధికారంలో ఉన్నా, లేకున్నా.. తెలంగాణ ప్రజల దళం, బలం, గళం ఎప్పటికీ బీఆర్ఎస్సే అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు.హంటర్ రోడ్డులోని సి ఎస్ ఆర్ గార్డెన్స్ లో అరూరి రమేష్ గారి అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపి పసునూరి దయాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరూరి మాట్లాడుతూ..ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి కృషి చేస్తానని,గత ప్రభుత్వం హయాములో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని,ఎన్నికల్లో ఓట్ల కోసం పోటీపడిన విధంగానే వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం పోటీపడాలి రైతుబంధు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి కోసం ఆయా వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారు..ప్రభుత్వం వెంటనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయాలి. గత శాసనసభ ఎన్నికల్లో ఓటమికి దారి తీసిన పరిస్థితులని, సమీక్షించుకొని, తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.వంద రోజుల్లో 6 గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని,అభివృద్ధిని స్వాగతిస్తాం.. లేకుంటే ప్రజా సమస్యల పైన నియోజకవర్గ అభివృద్ధి పైన ప్రజల పక్షాన ఉండి ప్రభుత్వంపై పోరాడుతాం పదేళ్లలోనే 50 ఏండ్ల అభివృద్ధిని కండ్లచూపిన ఘనత మన బీఆర్ఎస్ సర్కార్‌ది. తన విజన్‌తో జనం గుండెల్లో నిలిచిన నేత కెసిఆర్, దురదృష్టశాత్తూ మన ప్రభుత్వం ఏర్పడలేదు.ప్రజా తీర్పును గౌరవిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుదాం.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేద్దాం.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా.వారి కష్ట సుఖాల్లో అండగా ఉంటా.జిల్లాలో పార్టీ బలోపేతం పై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్దాం అన్నారు. అదేవిధంగా ముఖ్య అతిథులుమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటమిపై సమీక్షించుకుని రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించు కుంటున్నమని, మూడోసారి మోడీకి ఓట్లు ఎందుకు వేయాలని, అక్షింతల పేరుతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ రైతుబంధు ఇవ్వకుండా నోట్లో అరటిపండు పెట్టింది. కెసిఆర్ కంటే గొప్పగా ఇస్తామని, చెప్పి ఇప్పుడు ఎందుకు లేట్ అవుతుందని ప్రజలు అడుగుతున్నారని, ప్రజలు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయిందన్నారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ 9వ తేదీన రైతుబంధు రైతుల అకౌంట్‌లో వేస్తామని చెప్పారు. ఇంకా ఎందుకు వేయలేదని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవే ర్చక పూర్తిగా విఫలం అవుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 50 రోజులలోనే బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై, కార్యకర్తలపైన భౌతిక దాడులు చేస్తున్నారు.మన పార్టీ కార్యకర్తలకు కష్టం వస్తే అందరం ఒకటి కావాలి,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో విష ప్రచారం చేసి గెలిచిందని ఆరోపించారు.చిన్న చిన్న కారణాలతో మనం ఓడిపోయాం, కార్యకర్తల సూచనలు పరిగణనలోకి తీసు కొని పార్టీని బలోపేతం చేద్దాం.అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాల లోని గ్రామాల సర్పంచులు పదవి కాలం ఈనెల ముగుస్తుండడంతో వారికి అరూరి రమేష్ చేతుల మీదుగా వారి సేవలకు గుర్తింపుగా సర్పంచులను సన్మానించడం జరిగింది.జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,జిల్లా రైతు బందు కో ఆర్డినేటర్ లలితా యాదవ్,జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ,సర్వర్, కార్పొరేటర్లు,పాక్స్ చైర్మన్లు,మండల ,డివిజన్ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సందేశ్ పాలిక్లినిక్, కీర్తి మెడికల్, సర్జికల్స్ ప్రారంభించిన కాంగ్రెస్ యువనేత విష్ణువర్ధన్ రెడ్డి

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హనుమకొండ జిల్లా కేయూ క్రాస్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన సందేశ్ పాలిక్లినిక్, కీర్తి మెడికల్, సర్జికల్స్‌ను ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ యువ నేత విష్ణువర్ధన్ రెడ్డి, కెమిస్ట్,డ్రగ్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ పాల్గొన్న కార్యక్రమంలో యువ నేత విష్ణువర్ధన్ రెడ్డి సందేశ్ పాలి క్లినిక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ.. ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సందేశ్ పాలీ క్లినిక్ మేనేజ్మెంట్ డైరెక్టర్ సందేశ్ మాట్లాడుతూ..జనరల్ ఫిజీషియన్, డయాబెటిక్, ఆర్థోపెటిక్ సర్జన్, పల్ మోనోలోజిస్ట్, ల్యాబ్, ఫార్మసీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలకు సద్వినిగం చేసుకోవాలని తెలిపారు. అంతకుముందు ప్రారంభం అనంతరం ప్రత్యేక దైవ ప్రార్థన చేశారు. పాస్టర్స్ మహేష్, డానియల్, సాల్మన్ రాజు, పాలి క్లినిక్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వర్ధన్నపేట నియోజకవర్గం అధ్యక్షులుగా చింత సామెల్



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి, జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్ ఆధ్వర్యంలో చింత సామెల్(సీయోను)ని వర్ధన్నపేట నియోజకవర్గ నూతన అధ్యక్షులుగా నియమించి, జిల్లా అధ్యక్షుల చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సామెల్ మాట్లాడుతూ ఈ నియామకంతో మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, జిల్లా మహిళా కన్వీనర్ రాజేశ్వరి, వర్ధన్నపేట మాజీ అధ్యక్షులు ఇన్చార్జులు బక్కె నాగరాజు, చాతల్ల వేణుగోపాల్, సీనియర్ నాయకులు దామెర పరమేశ్వర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు సంకినేని మధు కృష్ణ గౌడ్, మేకల అవినాష్, మారుపట్ల నవీన్, నదునూరి పవన్ కళ్యాణ్, లు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.వివిధ సమస్యలపై ప్రజల నుండి 102 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లను అధికారులు పూర్తి చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** ఫిబ్రవరిలో జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖ అధికారులతో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సమన్వయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు 86 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎ. గోపాల్ కలెక్టర్ కు వివరించారు. ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఒకరోజు రెండు విడతలుగా ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని డిఐఈఓ గోపాల్, తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి గణేష్, సీఐ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్టీసీ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఎన్పీడీసీఎల్ ఏడీఈ పి అశోక్, డివిజనల్ పంచాయతీ అధికారి బి సుదర్శన్, తది తరులు పాల్గొన్నారు.

## చొప్పదండి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర సింగిల్ విండో ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారం భించారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం నారాయణపూర్‌లో 9.2 లక్షలతో నిర్మించిన యాదవ సంఘ భవనం, మహిళా సంఘ భవనం, 13.5 లక్షలతో నిర్మించిన గౌడ సంఘ భవనం, రంగ రావు పల్లి లో 12.6 లక్షలతో నిర్మించిన ఆధునిక వైకుంఠధామాసని ప్రారంభించారు. రంగారావు పల్లి లో 4.6 లక్షలతో నిర్మించనున్న రెడ్డి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మల్లాపూర్‌లో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ అభివృద్ధి మంత్రంగా, ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన, గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని.ల్, చొప్పదండి నియోజకవర్గం ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు.

## ఇంగ్లీష్ బాషా అధ్యాపకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్ అండ్ డ్రామా పోటీలు



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/బయ్యారం:** ఇంగ్లీష్ బాషా అధ్యాపకుల అసోసియేషన్ బయ్యారం మండలం ఆధ్వర్యంలో స్పెల్ విజార్డ్ అండ్ డ్రామా పోటీలను మండలంలోని ప్రభుత్వ పాఠ శాలలో చదివే 8 ,9 వ,తరగతుల విద్యార్థులకు జడ్పీ. హెచ్.ఎస్ (బాలుర) పాఠశాల బయ్యారం లో స్పెల్ విజార్డ్ డ్రామా పోటీలు నిర్వహించారు.స్పెల్ విజార్డ్ పోటీలో ఎన్. అభినయ్ 9వ,తరగతి జెడ్ పి హెచ్ ఎస్ వెంకట్రాంపురం నాన్ రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి గెలు పొందాడు,పి.ఉదయశ్రీ 9వ,తరగతి కే.జీ.బీ.వీ బయ్యారం రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ బహుమతి పొందారు. డ్రామా కాంపిటీషన్లో ప్రథమ బహుమతి నాన్ రెసిడెన్షియల్ విభాగంలో టి. హేమశ్రీ అండ్ టీం గెలుపొ ందారు. రెసిడెన్షి యల్ విభాగంలో పి.ఉదయశ్రీ అండ్ టీం గెలుపొందారు. వీరికి మెమొంటోలను మరియు ప్రశంస పత్రాలను బయ్యారం మండలం నోడల్ అధికారి పి. దేవేంద్ర చారి గెజిటెడ్ హెచ్.ఎం, జెడ్.పి.హెచ్ స్(బాలుర)బయ్యారం అందజేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ భాషలలో నైపుణ్యాలను పెంచుకోవాలని కష్టపడితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఇంగ్లీష్ అనేది జీవితంలో బాగా ఉపయోగపడు తుందని దానిని రోజు వారిగా ప్రాక్టీస్ చేయా లని విద్యార్థులకు తెలియజేశారు.ఎల్లా బయ్యారం మం డల కన్వీనర్ గాడిపల్లి శ్రీను, కో-కన్వీనర్ వి.వీరన్న ,ఎన్. సాత్వి మని,బి.స్వప్నలు విద్యార్థులను అభినందించడం జరిగింది.

## నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయం

**- కమిటీ సభ్యునిగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

**పిసిడబ్ల్యూ ప్రతినిధి/నర్సాపూర్:** ముఖ్యమంత్రితో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీపై మాట్లాడిన ఎమ్మెల్యే,మెదక్ జిల్లాలోని రైతాంగానికి త్వరలోనే తీపి కబురు మెదక్ జిల్లాలోని నిజాంషుగర్స్ చక్కెర కర్మాగారంను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పునప్రారం భించేందుకు చర్యలు చేపట్టిందని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నిజాం షుగర్స్ పునప్రారంభ విషయమై నియోజకవర్గ ఎమ్మెల్యేగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు కమిటీలో మెంబర్ గా చేర్చు కుందని తెలియజేశారు. మెదక్ జిల్లాలోని రైతాంగానికి త్వర లోనే మంచిరోజులు రానున్నాయని, ఎన్నో టన్నుల చెరుకును పండించే మెదక్ జిల్లా రైతాంగానికి ప్రత్యేక రాష్ట్రంలో ఆకలిచావులకు బిఆర్ఎస్ ప్రభుత్వం కారణం అయ్యిందని ఆయన మండిపడ్డారు. ప్రత్యక్షంగా 400 మంది, పరోక్షంగా 1100 మంది ఉద్యోగులు. లభిస్తాయని తెలియజేశారు.



# లీకుల మయంగా..! మిషన్ భగీరధ ...!

**- భగీరథ నీరు పరిశుద్ధ జలమేనా..? - లీకై రెండు నెలలు అవుతున్నా.. - చూసి చూడనట్లు సంభదిత భగీరధ గ్రిడ్ శాక అధికారులు..!**

**పిసిడబ్ల్యూ ప్రతినిధి/బయ్యారం:** మిషన్ భగీరధ నీరు సుజల జలమంటూ ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు , వాటిని సరఫరా అయ్యే పైపు లైన్ లద్వారా పరిశుభ్రమైన నీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పడం పరిపాటిగా మారింది , ఇంటింటికి నల్లా ద్వారా భగీరధ నీరు గోదావరి నుండి గోదావరి నది జలాలు శుద్ధి చేసి అందించేందుకు వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం ఖర్చు చేసినా ,వాటి ఫలాలు ప్రజలకు చేరువ కావడంలో ప్రభుత్వం, భగీరధ గ్రిడ్ అధికారులు విఫలం అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి , నిత్యం మానిటరింగ్ చేసే, కింది స్తాయి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో, రెండు నెలలుగా పైపు లైన్ లలో నీరు లీక్ అవుతూ వృధాగా బయటకు పోతుందని తెలుస్తుంది , పైపుల ద్వారా నీరు సప్లై లేనప్పుడు లీకుల ద్వారా




బయటకు వచ్చిన బురద నీరు మళ్లీ ప్రధాన పైపుల లోనకు వెళ్లి అదే నీరు నల్లాల ద్వారా ఇంటింటికి వెలుతూ పంపిణీ అవుతున్నట్లు సమాచారం . ఆ నీటిని సేవించిన వారు రోగాల బారిన పడటం జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి.బయ్యారం మండలకేంద్రంలో జాఫర్ బాద సమీపంలో ప్రధాన మిషన్ బగీరధ పైపు లైన్ కు 50 మీటర్ల పరిదిలో రెండు మూడు చోట్ల లీకుల మయంగా మారింది లీకుల జరిగిన ప్రాంతంలో బురద నీటిలో పందులు , పశువులు సంచరించి బురద నీరు ప్రధాన పైపుల గుండా నీరు సప్లై లేని సమయంలోఅదే నీరు వెళ్లడంతో వాటిని ఇంటింటికి నల్లా నీరు ద్వారా స్తానికులు త్రాగు నీరు గా వాడటంతో అనేక మంది స్తానికులు రోగాల బారిన పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి . దీనిని మానటరింగ్ చేసే ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు చూసి చూడనట్లు ఆరోపణలు ఉన్నాయి . ఇప్పటికైనా అధికారులు పైపుల లైన్ లీకుల సరిచేసి పరిశుద్ధమైన జలాలను అందించిన ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పలువురు వేడుకుంటున్నారు.దీనిపై మిషణ భగీరధ గ్రిడ్ ఏఇ. వేణు గోపాల్ రెడ్డిని వివరణ కోరగా జాఫర్ బాద్ రోడ్డు సమీపంలోని ఫారెస్టు నర్సరీ ఏరియాలో పైపుల లీక్ లు అయినట్లు తెలిసింది . మరో రెండు చోట్ల లీక్ లు అయినట్లు మాదృష్టికి రాలేదు . ఎప్పుడైనా పైపు లైన్ లీకుల పునరుద్ధరణ సమయంలో నీటి సప్లై అపి రిపేరు చేయవల్సి ఉంటుందని అన్నారు . చిన్న చిన్న లీకుల జరిగినా ఇప్పుడు ఏమి కాదని ఆనీటిని త్రాగు నీటి కోసం వాడినా ఇబ్బంది ఉండదని బదులు ఇచ్చారు .వాటి రిపేరు సెక్షన్ పెట్టాలంటే గార్ల, బయ్యారం రెండు మండలాలకు నీరు సప్లై ఆగిపోతుందని అన్నారు.

# ఆరేళ్ల కల సాకారమైన వేళ...!

**- మంత్రి పొంగులేటి చొరవతో అప్పలనర్సింహాపురానికి బస్సు సర్వీస్ - గ్రామ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడిన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి - హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు**

**పిసిడబ్ల్యూ న్యూస్/నేలకొండపల్లి :** అప్పలనర్సింహాపురం గ్రామస్తుల ఆరేళ్ల కల మంత్రి పొంగులేటి చొరవతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు తమ గ్రామానికి బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని చెబుతూ ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి ఆదివారం తీసుకువెళ్ళారు. వెంటనే ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన అధికారులు బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఉదయాన్నే ఆ గ్రామానికి బస్సు రావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఎనికె జానకి రామయ్య, మన్నే నగేష్, శీలం పెద్ద వెంకటేశ్వర్లు, పుసులూరి విశ్వనాథం, పెంటమాల అశోక్, వెంపటి స్వామి, అయినాల భాస్కరరావు తదితరులు ఉన్నారు.



# క్రమశిక్షణకు మారుపేరు పెరుక మల్లారెడ్డి

**- ఆయన జాపకార్ధం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం**

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్‌లో చింతకుంట క్రికెట్ జట్టుకు పెరుక మల్లారెడ్డి ట్రోఫిని అందించిన సంజయన్నరప్ తోపాటు విజేతలకు బహుమతి అందజేతక్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు క్రీ.శే పెరుక మల్లారెడ్డి అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఆయన జాపకార్ధం క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈరోజు మధ్యాహ్నం గంగాధర మండల కేంద్రానికి వచ్చిన బండి సంజయ్ క్రీ.శే పెరుక మల్లారెడ్డి జాపకార్ధం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన చింతకుంట టీంకు రూ.30 వేల




నగదుతోపాటు బండి సంజయ్ కుమార్ ట్రోఫిని అందజేశారు. వీరితోపాటు రన్నరప్ గా నిలిచిన గంగాధర జట్టుకు రూ.20 వేలతోపాటు బహుమతి అందజేశారు. వీరితోపాటు చిన్నారులతో కూడిన క్రికెట్ టీంలకు సైతం బండి సంజయ్ బహుమతి అందించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడారు.ఈ టోర్నీలో భాగంగా 64 టీంలు పాల్గొని 20 రోజులపాటు క్రికెట్ పోటీలు నిర్వహించడం మామూలు విషయం కాదు. ఇది నిజంగా అభినందనీయం. గెలిచిన టీంకు ప్రత్యేక అబినందనలు.పెరుక మల్లారెడ్డి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడిన నాయకుడు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు. సొంత డబ్బును ఖర్చు పెట్టి బీజేపీని బలోపేతం చేసిన నాయకుడు పెరుక మల్లారెడ్డి. చనిపోవడానికి ముందు రోజు కూడా ఆయనతో మాట్లాడిన. పార్టీ గురించే చర్చించారు. ఆయన జాపకార్థం కుమారుడు శ్రవణ్ క్రికెట్ పోటీలు నిర్వహించడంతోపాటు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నందుకు ఆనందంగా ఉంది. వారికి అన్ని విధాలా అండగా ఉంటాం.

## తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** జిల్లా 2024 సంవత్సారం టేబుల్ క్యాలెండర్ ది 29 సాయంత్రం చీఫ్ అడ్వైజర్ శ్రీ మంగళం పుడి వేంకటేశ్వర్లు ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్. పాలేరు డివిజన్ మాట్లాడుతూ ఉద్యోగుల పక్షం నిజాయితీగా పనిచేసే తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు ఎల్లవేళలా మా అండదండలు వుంటాయి అని అన్నారు.ఆర్ అండ్ బి సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శ్రీ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరింత చురుకుగా ఉద్యోగుల కోసం పని చేయాలని అన్నారు.ఇరువురి చేతులమీదుగా వారి కార్యలయలలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన. నాగరాజు మాట్లాడుతు ఉద్యోగుల పక్షం నిజాయితీగా పనిచేసే ఏకైక సంఘం తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ అని అన్నారు .,జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జంకి. ప్రభాకరాచారి మాట్లాడుతు నూతన ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలుపుతూ గత ప్రభుత్వం ఉద్యోగులను నిర్లక్ష్యం చేసింది,అటువంటి పరిస్థితి కొత్త ప్రభుత్వం లో ఉండదు అని ఆశిస్తున్నాం. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు, డి ఎ బకాయిలను , పీఆర్సీ బకాయిల వంటి అన్ని పెండి ంగ్ బిల్లులు తక్షణమే చెల్లింపులు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళ అధ్యకురాలు సిహెచ్.వెంకటరమణ మాట్లాడుతు మహిళలకు అన్ని కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని కోరారు,రాష్ట్ర నాయకురాలు . జయలక్ష్మి మాట్లాడుతు కొత్త పిఆర్సి కమిటి రిపోర్ట్ ను తెప్పించుకొని త్వరగా అమలు చేయాలని కోరారు. జిల్లా కోశాధికారి శ్రీరామ్ నవీన్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు నల్లబెల్లి శ్రీకాంత్,జిల్లా కమిటి సభ్యులు ప్రవీణ్,సరస్వతి, సిఎచ్.భావని, రత్నకుమారి,వెంకటేశ్వర్లు,సుభాని, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి నీటిని విడుదల చేయడంతో కాంగ్రెస్ నాయకులు, రైతులు గంగమ్మ తల్లికి స్వాగతం పలికిన నాయకులు



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో ఏనాడు సకాలంలో సాగునీరు అందించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు.75 కోట్ల బిల్ పెండింగ్ ఉండడంతో, అధికారులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.నంది మేడారం వద్ద మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సొంత నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయించారన్నారు.యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తికావడంతో ఎల్లంపల్లి నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు నీటిని విడుదల చేశారని పేర్కొన్నారు.గత ప్రభుత్వం హాయంలో మార్చ్ నెలలో నీటిని విడుదల, పోనీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణాళికలు సిద్ధం చేసి జనవరి నెలలోనే నీటిని విడుదల చేసి, వంటలు ఎండిపోకుండా కాపాడనన్నారు.8 ఏళ్లుగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రూపాయి కేటాయించలేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 75 కోట్ల రూపాయల బిల్లు పెండింగ్ ఉండడంతో అధికారులు కాంట్రాక్టర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.జనవరి మాసంలో యేసంగి పంటలకు సాగునీరు అందించిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదని, సొంత నిధులతో పైప్లైన్ కు మరమ్మత్తులు చేయించి జనవరి మాసంలోనే సాగునీరు విడుదల చేసిన ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమల మనోహర్, బొమ్మర వేణు తిరుపతి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు, గౌడ్, నాయకులు రామిడి రాజిరెడ్డి, సత్తు కనకయ్య, గుజ్జుల బాపురెడ్డి, కర్ర విద్యాసాగర్ రెడ్డి, రేండ్ల రాజిరెడ్డి, రోమాల రమేష్, వంగల పరంధాములు, బట్టు లక్ష్మీనారాయణ, దుబ్బాసి బుచ్చయ్య, చిప్ప చక్రపాణి, కొలెపాక స్వామి, మంత్రి మహేందర్, రుద్ర మల్లేశం, బూరుగు గంగన్న, పడాల రాజన్న పాల్గొన్నారు.

# 31న పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటన



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత ఉదయం పది గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలోని బురేన్ గుట్ట తండా టూ గోరిలపాడు తండా వరకు, రాజుపేట, పెరికసింగారం, ఆర్ అండ్ బీ రోడ్డు టూ గోరిలపాడు తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా కూసుమంచిలో హెరీమియోపతి వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, లింగారం తండా జీపీ బిల్డింగ్ శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పొంగులేటి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# సమ్మక్క-సారక్క జాతర కమిటీ చైర్మన్‌గా రాయిడి రాజిరెడ్డి నియామకం



**పిసిడబ్ల్యూ న్యూస్/నడికూడ ప్రతినిధి:** మండలంలోని కంటాత్మకూర్ శ్రీ.సమ్మక్క-సారక్క జాతర నూతన కమిటీ చైర్మన్ గా కంటాత్మకూర్ గ్రామానికి చెందిన రాయిడి రాజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జాతర కమిటీ వైస్ చైర్మన్ బారాబరి వెంకటస్వామిడైరెక్టర్లు..కుమ్మరి నరేష్,పొన్నం పున్నం గౌడ్,,భాషిక మధుకర్ యాదవ్,నాగుల వినయ్ఈ సందర్భంగా రాయిడి రాజిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నీ పరకాల క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాయిడి రాజిరెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రేవూరికి గ్రామ ప్రజలకు,నాయకులకు ధన్యవాదాలు తెలిపారు..నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రాయిడి రాజిరెడ్డి కి పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పరకాల మండల ఎంపీపీ తక్కళ్లపెల్లి స్వర్ణలత గార్లు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.


# కాంగ్రెస్‌లో చేరిన భరాస నాయకులు...



**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు ప్రతినిధి:** మండలంలోని అగ్రం పహాడ్ గ్రామానికి చెందిన భరాస నాయకులు సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదాసి ఏలియా, జాతర చైర్మన్ శీలం రమేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోరిగం స్వామి అద్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనుమకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి రేవూరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమని. కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అందరు కలిసి అగ్రం పహాడ్ జాతరను విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ లో చెరిన వారిలో మాజీ సర్పంచ్ సారయ్య, రాజు, శ్రీకాంత్, లింగమూర్తి, వీరయ్య, కన్నయ్య, కుమార్ స్వామి, రమేష్, దేవిద్రాజు ఉన్నారు. రంగారెడ్డి, లింగమూర్తి, రమేష్, అనీల్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**







**పిసిడబ్ల్యూ న్యూస్/గీసుగొండ:** గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి 86 మంది లబ్ధిదారులకు మొత్తం 86 లక్షల 9వేల976 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...పేదింటి ఆడపడుచుల కూతుర్ల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని, ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో చెక్కుల పంపిణీ ఆలస్యం చేయడం మూలంగా పెళ్లి ఖర్చులకు ఉపయోగపడకుండా పోయాయని అన్నారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గత పాలకుల అప్పుల రాష్ట్రంగా చేయడం వల్ల కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడిన పేద ఇంటి ఆడపడుచులను ఆదుకోవాలని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతున్నదని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధి ప్రజా సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఈ పథకం కింద అదనంగా తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం లబ్ధిదారులకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారని దీంతో కొత్తగా పెళ్లైనవారు త్వరలోనే రూ. లక్షతో పాటు 10 గ్రాముల బంగారం అదనంగా పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువనాయకులు,గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్ల... పంచాయతీల్లో పాలన!

**- ఎంబీ రికార్డులు ఉంటేనే బిల్లుల చెల్లింపులు**



**పిసిడబ్ల్యూ న్యూస్/నడి కూడ ప్రతినిధి:** సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన అమలులోకి రానున్నది. పంచాయతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగిన విషయం తెలిసిందే. వీరి పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగుస్తున్నప్పటికీ తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదని తెలుస్తున్నది. ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాల మేరకు పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలకు జిల్లా యంత్రాంగం కసరత్తు పూర్తిచేసింది. పంచాయతీలవారీగా స్పెషల్ ఆఫీసర్ల జాబితాను సిద్ధం చేసింది. ప్రభుత్వం అడిగిందే తడువుగా జాబితాను పంపించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.

### ఆయా శాఖల ఉద్యోగులకు బాధ్యతలు

మండలంలో 12గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లను నియమిస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలలో పనిచేస్తున్న వీరికి అవసరాలను బట్టి ఒక్కొక్కరికి ఒకటి లేదా రెండు గ్రామ పంచాయతీలను కేటాయించనున్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.

### ఎంబీ రికార్డులుంటేనే చెల్లింపులు

మండలంలోని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు తమ పదవీ కాలంలో చేపట్టిన బిల్లుల చెల్లింపులకు కచ్చితంగా ఎంబీ రికార్డులు ఉండాల్సిందేనని పంచాయతీ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, ఉపాధి హామీ, ఎస్ఎఫసీ, జనరల్ ఫండ్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీల్లో వివిధ పనులను చేపట్టడం జరిగింది. ఆయా పనుల్ల చాలావాటికి బిల్లులు చెల్లింపులు జరగలేదు. పదవీ కాలం ముగుస్తున్నా చేసిన బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. జిల్లా పంచాయతీ అధికారి వద్ద ప్రస్తావించగా పంచాయతీలలో పూర్తిచేసిన పనులకు సంబంధించి ఈనెలాఖరులోగా ఎంబీరికార్డులు, గ్రామ పంచాయతీ తీర్మానాలు, స్టాక్ రిజిస్టర్ ఉంటే బిల్లులు చెల్లింపులో ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేని కలిసిన సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి





**పిసిడబ్ల్యూ న్యూస్/నెల్లూరు జిల్లా:** కొత్తూరులో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా నాలుగో విడత మహిళ పొదుపు సంఘాలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మీకు మరిన్ని పథకాలు అందాలంటే కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని మరియు రాజ్యసభ సభ్యులు వేమరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను.

# కార్పొరేట్ హాస్పిటల్‌కి పోవాల్సిన అవసరం లేదంటున్న రాష్ట్ర చైర్మన్ గొల్లపల్లి



**పిసిడబ్ల్యూ న్యూస్/నెల్లూరు జిల్లా:** కొత్తూరు నందు పశుగణాభివృద్ధి చైర్మన్ మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేట్ హాస్పిటల్ కి పోవాల్సిన అవసరం లేదు అన్ని డిపార్ట్మెంట్లలో అన్ని వైద్యులు అధికారులు కూడా ఉన్నారు. మీకు ఏం బాగాలేదు అన్న ఇక్కడ ఆపరేషన్ చేస్తారు ఎక్కడ అన్ని రకాల మందులు కూడా అందిస్తారు అనంతరం ముదివర్తి పాలెం కాజ్వేకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 180 కోట్లు అందులో 90 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి రెండో తేదీ పలు పనులు ప్రారంభిస్తున్న శాసనసభ్యులు చేతుల మీదగా ప్రారంభించే సాగునీటిని అందించడానికి మన మండలంలో ఉప్పునీరు ఐదారు కిలోమీటర్లు వస్తున్నాయి అవి రాకుండా ఆపవచ్చు ప్రతి కార్యక్రమంలో మన ఇంట్లో ప్రతి చిన్న విషయాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి సాయం చేస్తున్నాడు ప్రతి ఇంట్లో కేవలం లక్ష్యం నుంచి పది లక్షలు దాకా కూడా లబ్ధి పొందుతున్నారు ఈ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంది ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తుంది మనమంతా జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలి కోవూరు నియోజవర్గంలో నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను.

# నార్సింగిలో డ్రగ్స్ పట్టివేత

**- యువతి అరెస్టు, సినీ ప్రముఖులతో ఆమెకు సంబంధాలు**

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** డ్రగ్స్ విక్రయిస్తున్న ఓ యువతిని ఎస్ఓటి పోలీసులు నార్సింగి వద్ద సోమవారం పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి 4 గ్రాములు ఎండిఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం..నగరానికి చెందిన ఉనీత్‌రెడ్డి, లావణ్యను పోలీసులు అరెస్టు చేశారు. లావణ్య హ్యాండ్ బ్యాగులో డ్రగ్స్ లభ్యమయ్యాయి. ఓ హీరో ప్రియురాలైన లావణ్య సంగీతం టీచర్‌గా పనిచేస్తోంది. కోకాపేటలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోంది. మూడు నెలల క్రితం వరలక్ష్మి టిఫిన్స్ అధినేతపై నమోదైన డ్రగ్స్ కేసులో లావణ్య పేరు బయటికి వచ్చినా కూడా తప్పించుకుంది. దీంతో లావణ్యను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవాలని పోలీసులు కొంత కాలం నుంచి నిఘా పెట్టారు. ఈక్రమంలోనే లావణ్య ఇంటి నుంచి డ్రగ్స్ తీసుకుని వెళ్తోందనే సమాచారం పోలీసులకు వచ్చింది.ఆమె కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు నార్సింగిలో ఆర్‌టిసి బస్సు ఎక్కుతుండగా పట్టుకున్నాని, ఆమె బ్యాగును తనిఖీ చేయగా అందులో ఎండిఎంఏ డ్రగ్స్ లభించాయి. వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా తనకు ఉనీత్ రెడ్డి డ్రగ్స్ విక్రయించినట్లు చెప్పింది. ఉనీత్ కొద్ది రోజుల క్రితం గోవా నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకుని వచ్చి అవసరం ఉన్న వారికి విక్రయిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే గోవా నుంచి ఎండిఎం డ్రగ్స్ 4 గ్రాములు తీసుకుని వచ్చి లావణ్యకు ఇచ్చినట్లు ఎస్ఓటి పోలీసులకు తెలిసింది. ఇద్దరిపై ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. లావణ్యకు సినీ పరిశ్రమలోని పలువురితో పరిచయాలు ఉన్నట్లు తెలిసింది. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

# స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి కోత్తూరు (సి) గ్రామం నుండి అరుగురు ఎంపిక...!





**పిసిడబ్లూ న్యూస్ ప్రతినిధి/సీరోలు:** ఆదివారం సాయంత్రం వెలువడిన స్టాఫ్ నర్స్ ఉద్యోగ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కోత్తూరు (సి) గ్రామానికి చెందిన 6గురు ఎంపికయ్యారు.. గ్రామానికి చెందిన యానాల రాజీవ్ రెడ్డి.సత్యపావని మరియు పసునాది వీరేష్.సౌజన్య దంపతులతో పాటు మాచర్ల లక్ష్మి.చిప్పరపల్లి ఉమ లు స్టాప్ నర్స్ ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల వారి తల్లిదండ్రులు.గ్రామస్థులతో పాటు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ కూడా అభినందించారు.

# ధూప దీప నైవేద్య సంగం ఏకగ్రీవం



**పిసిడబ్లూ న్యూస్/రాజన్న సిరిసిల్ల:** జిల్లా ధూప దీప నైవేద్య సంఘ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇందులో గౌరవాధ్యక్షులుగా మరంగంటి కొండమాచారి,అధ్యక్షులు వేగ్గళం సంతోష్ శాస్త్రి ఉపాధ్యక్షులు కందాలై వెంకటరమణాచార్యులుగారు , ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్ కోశాధికారి వెన్నెల రుద్రమణి, ప్రచార కార్యదర్శులు రాచర్ల పార్థసారథి శర్మ, బిట్కూరి గోపాలచారి , గౌరవ సలహాదారులు పార్నంది ఆంజనేయ శర్మ, గొంగళ్ళ ఉమా శంకర్, పంచరత్నాల మురళీ చార్యులు, బిట్కూరి నవీన్ కుమార్ ఆచార్యులు కార్యవర్గ సభ్యులు కోడం వెంకటేశ్వర శాస్త్రి , గంగులోతు దేశాయి నాయక్, ఎన్నుకోబడినారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/డోర్నకల్:** డోర్నకల్ మండలం ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం 10వ తరగతి 2009-2010 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని నెమరు వేసుకున్నారు. ఉపన్యాసం తరువాత పూర్వ విద్యార్థులు కలిసి పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుక్మాంగ ధర రావు లక్ష్మి. నారాయణ. సురేందర్. సాయిబాబు. అప్పి రెడ్డి. రమేష్. హరిత. కరుణ శ్రీ. అరుణ. మాధవి. కల్పన. మధు. రాజు. నాగేశ్వరరావు. గోపరాజు. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ హెడ్ కానిస్టేబుల్

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో లంచం తీసుకుంటూ హెడ్ కానిస్టేబుల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు రూ.50వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయారు. కుటుంబ ఆస్తుల వివాదంలో 41 సీఆర్పీసీ కింద నోటీసులు ఇవ్వటానికి రైటర్ కోటేశ్వరరావు లంచం డిమాండ్ చేశారు.రూ.50వేలు లంచం తీసుకుంటుండగా ఈరోజు ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



## అక్రమంగా రేషన్ బియ్యంరవాణా చేస్తే కఠిన చర్యలుగంగాధర పోలీస్



**పిసిడబ్ల్యూ ఎస్ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని గంగాధర లో ఈ రోజు వాహనాల తనిఖీ చేయుచుండగా ఉదయం అందాదా 10:30 గంటల సమయం లో టీవీఎస్ ఎక్సెల్ నెంబర్ . టీఎస్ 02 ఈ జెడ్ 0782 పై అక్రమంగా 5 క్వింటాళ్లు పి డి యస్ బియ్యం తరలిస్తున్న కోట నాగరాజు. రాజమల్లు, కులం. బుడిగ జంగం కొత్తపల్లి గ్రామం అనే అతన్ని గంగాధర యస్ఐ తన సిబ్బంది యుక్తంగా కురిక్యల గ్రామ శివారులో పట్టుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగింది.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ అద్వర్యంలో దుప్పట్లు, గిఫ్ట్ పాకెట్స్ పంపిణీ



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి చేతుల మీదగా ఖమ్మం అర్బన్ పరిధిలో గల టేకులపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలోని సుమారు 750 మంది నిరు పేద విద్యార్థినిల కు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు దుప్పట్లు , పౌడర్ , పేస్ట్ , బిస్కెట్ పాకెట్స్ ,సబ్బులు , పెన్నులు తదితర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మరియు ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , కార్పొరేటర్ దొంగల సత్యనారాణయ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి గారు మాట్లాడుతూ విద్యార్థిని ల అవసరాల ను గుర్తించి దుప్పట్లు మరియు గిఫ్ట్ పాకెట్స్ పంపిణీ చేసినందుకు గ్రేస్ సర్వీస్ సొసైటీ అభినందించారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా మాట్లాడుతూ పేద విద్యార్థులను గుర్తించి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నా గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమం సంస్థ సిబ్బంది , ఉపాద్యాలు పాల్గొన్నారు.

## సమాజసేవే మా లక్ష్యం- పూర్వ విద్యార్థులు



**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు:** 1999 -2000 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అన్నారు. ఆత్మకూరు మండలంలోని నీరుకుల్ల గ్రామంలో చెన్నకేశవ స్వామి ఆలయంలో సమ్మేళనం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నీరుకుల్ల సర్పంచ్ బలరాం అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు కుమారస్వామి,. సారయ్య, మరియు ఐలయ్య. పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత పొజిషన్లో ఉన్నందుకు సంతోషిస్తున్నామన్నారు. సమాజ సేవ పైన కూడా దృష్టి సాధిస్తున్నారు. గతంలో ఎన్నో రకాలైనటువంటి సమాజ సేవ. కరోనా సమయంలో పారిశుద్ధ కార్మికులను సన్మానించడం. మీ తోటి విద్యార్థి. విద్యార్థినులకు ఆపద వస్తే, ఆర్థికంగా వెనుకబడిన వాళ్లకి ఆర్థిక సాయం అందిస్తూ అందరికీ చేదోడు వాదోడిగా ఉంటున్నారు. ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఇకముందు కూడా సమాజ సేవకు మరింత సమయాన్ని కేటాయించాలని, మిలీనియం బ్యాచ్ విద్యార్థులు పుట్టిన గ్రామానికి ఆదర్శంగా నిలువాలని పూర్వ విద్యార్థి, విద్యార్థినులను కొనియాడారు. అదేవిధంగా ఇలా చిన్ననాటి స్నేహితులను కలవడం వల్ల మానసికమైనటువంటి ప్రశాంతత దొరుకుతుందని,ఈ రోజుల్లో మానసిక ప్రశాంతత లేకనే ఎన్నో రకాలైనటువంటి రోగాల బారిన పడుతున్నారని, ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎన్నో మానసిక రుగ్మతలను నయం చేస్తుందని ఇలాగే ప్రతి సంవత్సరం ఒక్క రోజైనా కలవాలని, సమాజంలో జరిగే అవినీతిపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. విద్యార్థి. విద్యార్థినులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గత 24 సంవత్సరాల తర్వాత స్నేహితులందరూ కలవడానికి కృషి చేసిన తిరుపతి.శ్రీనివాస్, రఘు, సతీష్. చంద్రశేఖర్. చంద్రమౌళి, రాజు మిత్రులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు.

# నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి

- ఎల్గూరు రంగంపేట చెరువు మత్తడి పరిశీలిన
- రంగంపేట దర్గా ఉర్సు ఉత్సవాల్లో రేవూరి
- రంగంపేట శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి













**పిసిడబ్ల్యూ న్యూస్/సంగెం:** సంగెం మండలం పోచమ్మ తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా గ్రామానికి వచ్చిన రేవూరి ప్రకాశ్ రెడ్డిని గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ తో పాటు పంచాయతీ వార్డు సభ్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువ కప్పి సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.....గ్రామ సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చారని, ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేసేందుకు తాను కృషి చేస్తానని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల సహకారం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని అందుకు మీ అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో తాను కృషి చేస్తానని అతను ప్రసంగించారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఎల్గూర్ రంగంపేట చెరువు మత్తడి పలుచోట్ల గండిపడ్డ ప్రాంతాలు, మత్తడి కూలిన ప్రదేశాలలో అతను పరిశీలించారు. అనంతరం రంగంపేట గ్రామంలోని దర్గా ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని దర్గా పీఠాధిపతులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్, వార్డ్ సభ్యులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే దర్గాను దర్శించుకుని చాదర్ కప్పి పీఠాధిపతులతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అదేవిధంగా గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి శివుడికి ప్రత్యేక పూజలు చేసి గ్రామంలోని ప్రజలతో అతను మాట్లాడారు.అన్ని గ్రామాల సర్పంచులు, ఇండ్ల రవి, గుడా కుమారస్వామి, మెరుగు మల్లేశం, ఎంపిటిసిలు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాధవ రెడ్డి , కిసాన్ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు , మెట్టుపల్లి రమేష్,పరికి యాకయ్య,యువ నాయకులు గూడ రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బూత్ లెవెల్ ఇన్చార్జి అనుముల కుమారస్వామి, మండల నాయకులు అనుముల కుమార స్వామి, నాల్లం వీరస్వామి దుడ్డే చిరంజీవి, వడ్లకొండ శ్రీనివాస్ , పాక శ్రీను,యూత్ నాయకులు వేల్పుల కుమార స్వామి, చాతల బాబు ,పరికి దయాకర్, పరికి శోభన్ బాబు ,సదరం అశోక్, నవీన్ ,వేల్పుల ప్రభాకర్, ఏసోబులు పాల్గొన్నారు.

## సహచర విద్యార్థిని కుటుంబానికి తోటి విద్యార్థి బృందం ఆర్థిక చేయూత



**పిసిడబ్ల్యూ న్యూస్/మొగుళ్ళపల్లి:** మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన 2004-05 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తమ సహచర విద్యార్థిని(మిత్రురాలు) తూముల కవిత భర్త రమేష్ గుండెపోటుతో మృతి చెందగా ఆమె కుటుంబానికి ఆదరణ లేక ఇద్దరి ఆడ పిల్లలను పెంచి పోషించే స్థోమత లేని దీన పరిస్థితిని చూసి మానవత ధృకృతంతో ఆమెతో కలిసి చదువుకున్న పదో తరగతి మిత్రులు టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేటలో ఉన్న ఆమెకు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలుపడంతోపాటు ఆర్థిక చేయూతనందించాలనే ఆలోచనతో తమ వంత సహాయంగా రూ.30,000 ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందించారు. ఆమెకు అండగా నిలిచి మనోధైర్యాన్ని నింపారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్ల వేళలు ఉంటాయని ధీమా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైనాల మహేందర్, ముష్క రాజ్‌కుమార్, అచ్చ మహేందర్, చిక్కుల ప్రమోద్, మ్యదరి రాజేందర్, పావుశెట్టి అశోక్, అచ్చ రాజయ్య తదితర మిత్రులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలి

- డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్



**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూర్:** ఫిబ్రవరి 02న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ సదస్సుకు మండలం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని దళిత బహూజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ పిలుపునిచ్చారు.సోమవారం ఆత్మకూర్ మండలంలోని నాగయ్యపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 80 కోట్లకు పైగా కూళీలు ఆధారపడ్డ ఉపాధి హామీ చట్టాన్ని గత 20 సంవత్సరాల క్రితం నాటి యూపిఏ ప్రభుత్వం తీసుకు వచ్చి పటిష్టవంతంగా అమలు చేస్తే నేడు నరేంద్ర మోడి సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్ లో సరిపోను నిధులు కేటాయించకుండా రకరకాల నిబంధనాల పేరుతో కూళీలకు పని కల్పించకుండా నిర్వీర్యం చేస్తుందని దుయ్యబట్టారు.ఈ క్రమంలో ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు దళిత బహూజన ఫ్రంట్ (డిబీఎఫ్) నడుంబిగించి ఉపాధి హామీ చట్టం ఆవిర్భావ దినోత్సవం అయిన ఫిబ్రవరి 2 న హైద్రాబాద్ లో సదస్సు నిర్వహిస్తుందని,ఈ సదస్సుకు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనుసరి సీతక్క,డిబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,మానవ హక్కుల వేదిక నాయకుడు జీవన్ కుమార్,సామాజిక వేత్త మీరా సంఘ మిత్రులు ముఖ్య అథితులుగా హాజరు అవుతారన్నారు.కావున కూళీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిబీఎఫ్ నాయకులు గిన్నారపు మైబు,మాదాసి శ్రీనివాస్, మాదాసి సుదర్శన్,మాదాసి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

- వారి పిల్లల చదువులకు పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చిన టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు)





**పిసిడబ్ల్యూ న్యూస్/వీణవంక:** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దూకిరే రాజు 29 సంవత్సరాల యువ వ్యవసాయ కూలీ ఇటీవల పొలం పనులకు వెళ్లి పనులు పూర్తి చేస్తుండగా ఫిట్స్ రావడంతో పొలం ఒడ్డున పడిపోయి మృతి చెందాడు అట్టి విషయం తెలిసిన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ ప్రభు వారి గ్రామానికి వెళ్లి అతని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఫిట్స్ వచ్చి మరణించడం వారి కుటుంబానికి తీరని లోటు అని నిరుపేదైన రాజు కుటుంబాన్ని వారి పిల్లల చదువుల కోసం పూర్తి బాధ్యత తనే తీసుకుంటానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు హుజురాబాద్ నియోజకవర్గం లో ఇటీవల ఎమ్మెల్యేగా గెలుపొందిన పాడి కౌశిక్ రెడ్డి కి ఇట్టి విషయాన్ని వాట్సప్ ద్వారా తెలియజేసి తన అనుచరుడికి కూడా తెలియపరచిన స్పందన లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలకు అండగా ఉంటానని ప్రతి సమస్యకు మీ కుటుంబ సభ్యుడిగా ఉంటానని ప్రలాభాలు పలికి గెలుపొందిన అతను కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయకపోవడం బాధాకరమని అన్నారు శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తమ కుటుంబాన్ని పరామర్శించి అన్ని రకాలుగా అండగా ఉండాలని కోరారు మృతునికి భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు వీరి కుటుంబాన్ని మరియు దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిజిపిఏ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీడి వెంకటస్వామి కరీంనగర్ జిల్లా ఆర్య క్షత్రియ సంఘం యువసేన కోఆర్డినేటర్ గుండెకారి మధు దూకిరే శ్రీనివాస్ రఘువరన్ రాజు అజయ్ గోపి బాబురావు రాజవీరు తదితరులు పాల్గొన్నారు.